# నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

## మేజిస్ట్రేట్‌కు ష్యూరిటీల సమర్పణ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నాంపల్లి కోర్టులో శుక్రవారం రెగ్యులర్ బెయిల్ పొందిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ దీనికి సంబంధించిన ప్రక్రియను శనివారం పూర్తిచేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు అల్లు అర్జున్ తన సహాయకులతో కలిసి కోర్టుకు వచ్చారు. న్యాయమూర్తి ఎదుట కోర్టు నిబంధనల ప్రకారం ష్యూరి టీలను సమర్పించారు. రూ. 50 వేల పూచీకత్తుతోపాటు ఇద్దరు ష్యూరి టీలను ఆయన కోర్టుకు సమర్పించి న్యాయమూర్తి సమక్షంలో సంతకాలు చేశారు. ప్రతీ ఆదివారం ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్యన చిక్కడపల్లి పోలీసుల ఎదుట విచారణ నిమిత్తం ఆయన హాజరుకావాల్సి వుంది. కోర్టులో కొన్ని నిమిషాల పాటువున్న అల్లు అర్జున్ ఆ తరువాత తన ఇంటికి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ రాక సందర్భంగా నాంపల్లి కోర్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైల్వేలో నాణ్యతలేని దుప్పట్ల సరఫరా

## కాంట్రాక్టర్‌తోపాటు రైల్వే అధికారులపై సిబిఐ కేసు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నడిచే పలు రైళ్లలో ఎసి బోగీలకు నాణ్యతలేని దుప్పట్లు సరఫరా చేసినందుకు కాంట్రా క్టర్‌తోపాటు సంబంధిత అధికారులపై సిబిఐ కేసు నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు రైళ్లలోని ఎసి బోగీల్లో మూడు లక్షల 39 వేల 542 కాటన్ బెడ్ షీట్ల సరఫరాకు సికిందరాబాద్ రైల్వే చీఫ్ మెటీరియల్స్ మేనేజర్ రూ. 12.8 కోట్ల విలువచేసే బిడ్‌ను 2023 మే 5న జారీ చేశారు. ఇందులో రూ. 7.86 కోట్లతో 60 శాతం దుప్పట్ల సరఫరా కాంట్రాక్టును ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాకు చెందిన బంకర్ జంటియా హత్ఘర్గా సహకార్ సమితి లిమిటెడ్‌కు అప్పగించారు. అదే యేడాది లక్షా 40 వేల దుప్పట్లను సదరు సంస్థ సరఫరా చేయగా వాటి నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో దీనిపై హైదరాబాద్ టెక్స్‌టైల్స్ కమిటీ పరిశీలించి ఈ దుప్పట్లలో నాణ్యత లేదని నివేదిక ఇచ్చింది. కాగా ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. కేసు విచారణ సాగుతోంది,

# పిసిసి చీఫ్‌ను కలిసిన కర్ణాటక ఎమ్మెల్సీ



**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను మాజీ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కర్ణా టక ఎమ్మెల్సీ మండలి నాయకుడు బికె హరి ప్రసాద్ శనివారం గాంధీ భవన్‌కు వచ్చి మ ర్యాదపూర్వకంగా కలి శారు. హరిప్రసాద్ నార్సింగిలోని మహేష్ కుమార్ ఇంటికి కూడా వెళ్లారు. మహేష్‌కుమార్‌గౌడ్ ఆయనకు స్వాగతం తెలిపారు. జాతీయరాజకీయాలపై వారిరువు చర్చించుకున్నారు. హరిప్రసాద్ రాజ్యసభ సభ్యుడిగా కూడా సేవలు అందించారు.

# త్వరలో 1,139 జెఎల్స్‌కు నియామక పత్రాలు!

## పెండింగ్‌లో ఇంగ్లీష్ సబ్జెక్టు ఫలితాలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల కొరత తీరనుంది. త్వరలోనే 1,139 జేఎల్స్‌కి నియామక పత్రాలను అందించనున్నారు. 1,392 జేఎల్స్ పోస్టుల భర్తీ కోసం నియా మక ప్రక్రియ జరగగా.. ఇప్పటివరకు 1,139 పోస్టులకి అభ్యర్థు లను ఎం పిక చేశారు. ఇంగ్లీష్ సబ్జెక్టుతోపాటు మరికొన్ని పోస్టులకు కోర్టుల కేసుల నేప థ్యంలో పెండింగ్‌లో పెట్టారు. దీంతో వారం, 10 రోజుల్లోనే 1,139 జె ఎల్స్‌కి నియామకపత్రాలను అందించే అవకాశం ఉన్నట్టు తెలు స్తోంది. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 1,392 జేఎల్స్ పోస్టుల భర్తీ కోసం 2022, డిసెంబరు 9న నోటిఫికేషన్ నంబర్ 22/2022ను జారీ చేసింది. జేఎల్ పోస్టుల భర్తీకి 2023లో పరీక్షను నిర్వహించిన కమిషన్ మెరిట్ లిస్టును ప్రకటించింది. అనంతరం మెరిట్ లిస్టులోని అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిం చింది. ఇంగ్లీష్ మినహా మిగిలిన 1,139 పోస్టులకి మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి అభ్యర్థుల లిస్టును ప్రకటించింది.

# విజిలెన్స్ డైరెక్టర్‌గా విశ్రాంత ఐజి ఎఆర్ శ్రీనివాస్ నియామకం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్‌గా విశ్రాంత ఐజి అమ్మిరాజు రామచంద్ర శ్రీనివాస్ (ఏఆర్ శ్రీనివాస్) నియమి తుల య్యారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి పోలీసు శాఖలో గ్రూప్ వన్ అధికా రిగా ఎంపికై 30 యేళ్లపాటు పలు హోదాలలో పని చేసిన ఆయన చివరగా ఎసిబి డైరక్టర్‌గా గత ఏడాది జూన్ నెలలో పదవీ విరమణ చేశారు. విజిలెన్స్ డిజిగా ప్రస్తుతం డిజి ర్యాంకులో వున్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వున్నారు. ఆయనకు డిప్యూటీగా డైరక్టర్ హోదాలో ఏ.ఆర్ శ్రీనివాస్‌ను సర్కారు నియమించింది. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు వుంటారు.



విశ్రాంత ఐజి ఎఆర్ శ్రీనివాస్(ఫైల్)

# కొత్త యేడాది రూ.3 వేల కోట్ల రుణం

## బాండ్లు జారీ చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ కొత్త ఏడాది 3 వేల కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు బాండ్లను జారీ చేసింది. వీటిలో 1,000 కోట్ల రూపాయల విలువైన 3 బాండ్లను సమర్పించింది. ఈ బాండ్లను 24 సంవత్స రాలు, 29 సంవత్సరాలు, 30 సంవత్సరాల కాల వ్యవధిలో తిరిగి చెల్లించే విధంగా టైమ్ బాండ్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బహిరంగ మార్కె ట్‌లో ఈ నెల 7వ తేదీన ఈ బాండ్ల వేలం కార్యక్రమం జరగనుంది.

# యాంత్రీకరణ పట్ల రైతుల్లో ఆసక్తి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** యాంత్రీకరణ పథకాన్ని అమలు చేయాలన్న సర్కార్ నిర్ణయంతో రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. ట్రాక్టర్లు, ఇతర పరిక రాలతోనే సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కూలీల సమస్యను అధిగమించడంతో పాటు, పనులు త్వరగా పూర్తయ్యేందుకు ఈ ప్రక్రియ దోహద పడుతుందని భావిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలపై రాయితీ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనతో వారికి ఊరట లభించినట్లయింది. ఈ యాసంగి సీజన్‌లో వివిధ పంటల సాగుకు యంత్ర పరికరాలు అవసరమవుతుంటాయి. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంలో గతంలో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్ర సామగ్రి అందజేశారు. ముఖ్యంగా రోటోవేటర్, మూడు కాళ్ల నాగళ్లు, దమ్ము చక్రాలు, చిన్న స్ప్రేయర్, పెద్ద స్ప్రేయర్, పురుగు మందు పిచికారి చేసే డబ్బాలు రైతులకు ఈ పథకం ద్వారా సమకూర్చారు.

ఇవి గతంలో 50 శాతం రాయితీపై అందుబాటులో ఉండేవి. అయితే నాలుగు సంవత్సరాలుగా పూర్తిగా నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించింది. మరోపక్క వ్యవసాయ యంత్ర పరికరాల ఉపయోగాలపై అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. మొదట వ్యవసాయ పరికరాలు, యం త్రాలతో జిల్లాలో సదస్సులు నిర్వహించనున్నారు. వీటిలో పరికరాల ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు, నిపుణులు పాల్గొని వాటి ఉపయోగం, పనిచేసే విధానం, ధరలు, రాయితీ అంశాలపై వివరించనున్నారు. అదే సమయంలో అవసరమున్న వారి నుంచి దరఖాస్తులు తీసుకొని అర్హులకు ఇవ్వ డానికి కసరత్తులు చేస్తున్నారు.

# తెలుగు భాషను కాపాడుకోవాలి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జనవరి 4, ప్రభాతవార్త:** తెలుగుభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, ఆ ఉద్యమం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని హెచ్ఐ సిసిలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ పాడుకునే వారంతా ఒకే వేదికపైకి రావడం చూస్తుంటే సంతో షంగా ఉందన్నారు. దేశ భాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు ఊరికే అనలేదని, తెలుగు భాష ప్రపంచం లోనే అత్యంత అందమైన భాషయని అన్నారు. ప్రస్తుతం తెలుగు భాషను చాలామంది నిర్లక్ష్యం చేస్తుండటం బాధా కరమని, తెలుగు మాతృభాషగా ఉండి కూడా తెలుగులో రాయలేకపోతున్నారని వాపోయారు. తెలుగు పదాలను కూడా ఇంగ్లీషులో రాస్తున్నారని, ఈ పరిణామం చాలా బాధ కలిస్తుందన్నారు. ఇంట్లో కూడా ఇంగ్లీషులో మాట్లాడే రోజులు వచ్చా యన్నారు. అందుకే ఇప్పటినుంచి ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుందామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

నిజాం కాలంలో తెలుగు భాషపై అణచివేత కొనసాగిందని గుర్తుచేశారు. ఉర్దూమీడియం స్కూళ్లు అందికంగా ఉండేవని, తెలుగువాళ్లు అక్కడే చదువుకోవాల్సి వచ్చేదని, అంత నిర్బంధంలో నాడు గ్రంథాలయోద్యమం, ఆంధ్ర మహాసభ పేరిట తెలుగు భాషను పరిరక్షించుకునేందుకు అనేక పోరాటాలు సాగాయని గుర్తుచేశారు. ఇంగ్లీషు నేర్చుకుంటేనే ఉద్యోగం, అభివృద్ధి అనేది గత వలస పాలకులు అందించిన చీకటి వారసత్వమని చెప్పారు. దీన్ని తెలుగువారు వదిలించుకోవాలని న్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానంలో మాతృభాషకు పెద్దపీట వేశారని తెలిపారు. మాట్లాడటం, రాయటం ద్వారానే భాషను పరిరక్షించు కోగలుగు తామన్నారు. పిల్లలతో బాలసాహిత్యాన్ని చది వించాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ విభాగంల తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందిం చాల న్నారు. డిజిటల్ రంగంలో మాతృభాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, కథలు, వ్యాసాలు, ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు.

బాధనా భాషగా ప్రాచుర్యంలోనికి తేవాలన్నారు. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలన్నారు. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలన్నారు. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉందని, 70శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయన్నారు. మనకు తెలియకుండానే తెలుగుభాష కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త విధానాలను అమలు చేయాలన్నారు. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహ కారం కావాలన్నారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలని, కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో రాయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.




# మిర్చి, పసుపునకు మద్దతు ధరలు ప్రకటించాలి

## విత్తనాలతో నష్టం వస్తే కంపెనీ భరించేలా చూడాలి

## వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో పండించే పసుపు, మిర్చి పంటలకు కనీస మద్ధతు ధర ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అలాగే నాసిరకాల విత్తనసాగుతో పంటనష్టపోయిన సందర్భంలో, సదరు విత్తన కంపెనీలు రైతులకు పరిహారము చెల్లించేవిధంగా విత్తన చట్టంలో సవరణలు చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సోయాబీన్ సేకరణలో కేంద్ర ప్రభుత్వం అందించిన మద్ధతుతో రాష్ట్రంలో ఈ సారి ఎన్నడూ లేనంతగా 53617 మెట్రిక్ టన్నుల సోయా సేకరణ చేయ గలిగామని తెలయ జేశారు. ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ఇప్పటికే లక్ష హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగులోకి వచ్చిందని, రానున్న 5 ఏళ్లలో దీనికి అదనంగా 4 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడానికి ప్రణా ళిక చేశామని చెప్పారు. రాష్ట్ర పామ్ ఆయిల్ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కనీస మద్ధతు ధర రూ. 20,000 టన్ను పామాయిల్ గెలలకి ఉండేటట్లు చూడాలని, అలా కాకపోతే దిగుమతి సుకం 40 శాతం కి, ఇప్పుడున్న సుంకం పెంచినట్లయితే అది రాష్ట్ర రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. అంతేకాక డ్రిప్ సాగునీటి పరికరాల సూచనాత్మక ధర చాలా తక్కువగా ఉందని, వాటి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పునఃపరిశీలించాలని కేంద్రాన్ని కోరారు. ఆయిల్ పామ్ పంటలో తెలంగాణ ప్రభుత్వం డ్రిప్ పరికరాల ఖర్చులు రూ. 53,465 కు నిర్ణయించగా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధర కేవలం రూ. 27.304 ఉందన్నారు. కాగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను సబ్సిడీ ధరకు అందిస్తున్నామని, పచ్చిరొట్ట ఎరువులను మరింతగా ప్రోత్సహించడానికి కేంద్రం ఆర్థిక సహాయం అందించాలని సూచించారు.



# రాష్ట్రంలో ఒక్క హెచ్‌ఎంపివి కేసు నమోదు కాలేదు

## ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## ఇది సాధారణ ఫ్లూ వంటి వైరస్సే

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకటన జారీ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** చైనాలో హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ (హెచ్‌ఎంపివి) వ్యాప్తి గురించి వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఇప్పటి వరకు హెచ్‌ఎంపివి కేసు ఒక్కటి కూడా నమోదు కాలేదని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ బి రవీంద్రనాయక్ తెలిపారు. ప్రజలు ఈ వైరస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఆరోగ్య శాఖ 3వ తేదీన మెటాప్ న్యూమో వైరస్ (హెచ్‌ఎంపివి)పై వివరణ ఇస్తూ.. హెచ్‌ఎంపివి కూడా ఇతర వైరస్ వంటిదని ప్రకటన విడుదల చేసిందని తెలిపారు. ఇది శీతాకాలంలో సాధారణ జలుబు, ఫ్లూ వంటి లక్షణాలను కలిగిస్తుందని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు తెలంగాణలో హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసులేవీ నమోదు కాలేదని.. ప్రస్తుతం ఉన్న శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల డేటాను ఆరోగ్య శాఖ విశ్లేషించిన నేపథ్యంలో.. రాష్ట్రంలో 2023తో పోలిస్తే 2024 డిసెంబర్‌లో ఎటువంటి పెరుగుదల లేదన్నారు.

# పథకాలకు అవసరమైన నిధుల వివరాలివ్వండి

## బడ్జెట్ రూపకల్పన కోసం అధికారులతో సమావేశం

## బిసి సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం భేటీ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల(బీసీ) సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాలతోపాటు ఇతర అవసరాల కోసం ఎంత మేరకు నిధులు అవసరమో చెప్పాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను కోరారు. ఫిబ్రవరిలో బడ్జెట్ రూపకల్పన చేయనున్న నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖకు అవసరమైన నిధుల కోసం బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శాఖాపరమైన బడ్జెట్ సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు.

సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు, అడిషనల్ డైరక్టర్ అలోక్‌కుమార్, మల్లయ్య బట్టు ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు, అమలు తదితర వాటిపై అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. బడ్జెట్‌కి కేటాయించే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను చేయూత ద్వారా వాటికి కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనలపై పలు సూచనలు చేశారు. బీసీ గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఇప్పటికే గీతా కార్మికుల కోసం 10 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరిగిందని.. దానిని అధిక మొత్తంలో పెంచుతామన్నారు. 17న మరోసారి సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ ప్రతిపాదనలపై మరోసారి చర్చించిన అనంతరం ప్రతిపాదనలను సిద్ధం చేయనున్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే నైతికత బిఆర్‌ఎస్‌కు లేదు

## కౌంటర్లు కాదు.. అభివృద్ధి మా కల్చర్ : మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, జనవరి 4,ప్రభాతవార్త:** బిజెపిని విమ ర్శించే హక్కు బిఆర్‌ఎస్‌కు ఉండవచ్చు కానీ కాంగ్రెస్‌ను విమర్శించే నైతికత బిఆర్‌ఎస్‌కు లేదని మాజీ ఎంపి వూత్సుల హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిసిలకు అవకాశాలు కాంగ్రెస్ ఇచ్చిందని బిసినే కాంగ్రెస్ అధ్యక్షునిగా చేసిందని ఆయన వివరించారు. కేసిఆర్ ధర్నా చౌక్ లేకుండా చేయాలనుకున్నారు కానీ మేం కొట్లాడి తెచ్చుకున్న ధర్నాచౌక్ బిఆర్‌ఎస్‌కు దిక్కు అయిందని ఎద్దేవా చేశారు. టిఆర్‌ఎస్ పేరు బిఆర్‌ఎస్‌గా మారడంతో ప్రజలు మీకు దూరమైనారని ఆయన అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎందుకు బయటకు పెట్టలేదని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవి తను ఆయన నిల దీశారు. స్థానిక సంస్థలలో బిసిల రిజర్వేషన్ తగ్గించింది బిఆర్‌ఎస్ అని ఆయన ఆపాదించారు. ఐఐటి, ఐఐఎంలలో రిజర్వే షన్ తీసుకొచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని ఆయన వివరించారు. పదేళ్ళలో బిఆర్‌ఎస్ సామాజిక న్యాయం కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. లోకల్‌బాడిలో బిసిలకు42శాతం రిజర్వేషనన పెంచేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉందని స్పష్టంగాచెబుతున్నాని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బల హీనవర్గాలపై ఆలోచన, అభివృద్ధిచేసే చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఐదేళ్ళలో ఇచ్చిన హామిలను అన్ని అమలు చేస్తామని చెప్పారు.




# ఎస్టీ గురుకుల ఉద్యోగుల చర్చలు సఫలం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కాంట్రాక్టు ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయిఇ. గురుకులాల్లోని రెసిడెన్షియల్ టీచర్లతో మంత్రి ధనసరి అనసూయ సచివాలయంలో చర్చలు నిర్వహించారు. ఈ చర్చలు సఫలమైనట్టు అధికారులు తెలిపారు. ఈ చర్చల్లో భాగంగా ప్రతినెలా ఐదో తేదీలోపు జీతాలు, మహిళా టీచర్లకు 180 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివాసీ, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుఉ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించాలని వారిని కోరారు. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు. సీఆర్టీల సేవలను పొడిగిస్తూ ఇప్పటికే సీఎం ఫైల్పై సంతకం చేశారని మంత్రి గుర్తుచేశారు. దీనికి సంబంధించి రెండు, మూడు రోజుల్లో కంటిన్యూస్ ఆర్డర్స్ ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వానికి కనీస సమాచారం ఇవ్వకుండా సమ్మెకు దిగడం సరికాదని మంత్రి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణను హైకోర్టు కొట్టివేసిందని, కోర్టు కేసును అధిగమించి ఎలా చర్యలు తీసుకోవాలో న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. 15 రోజుల్లో మరోసారి సమావేశమై సమస్యలు పరిష్కరించుకుందామని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేశం విడిచివెళ్లే ఛాన్స్ వచ్చినా

# తిరస్కరించా..

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్

**ఇస్లామాబాద్, జనవరి 4:** దేశం విడిచివెళ్లిపోయే అవకాశం తనకు వచ్చినా తాను అంగీకరించలేదని పాకిస్థాన్‌మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్‌వేదికగా పోస్టుచేస్తూ ఆటోక్‌జైలులో ఉన్నపుడు మూడేళ్లకాలానికి దేశం విడిచి వెళ్లిపోయేందుకు అ వ కా శ ం వచినచంది. కానీ అం దుకు నిరాకరిం చాను. ఇక్కడే ఉంటాను. ఇక్కడే కన్నుమూస్తాను. నామాట ఎప్పు డూ ఒక్కటే అదు పులోకి తీసుక్ను మా నేతలు కార్య కర్తలను విడుదల చేయాలి. ఆ తర్వాత నా వ్యక్తిగత పరిస్థితిపైచర్చిస్తానని, అలాగే పాక్‌కు సంబంధించిననిర్ణయాలన్నీ కూడా స్వదేశంలోనే తీసుకోవాలన్నదే తన అభిమతమని ఆయన అన్నారు. అయితే ప్రజలకు కనీస స్థాయిలో అందాల్సిన హక్కులు అణిచివేతకు గురయితే అంతర్జాతీయంగా ఉన్న గళాలు బలంగా వినిపిస్తాయని ఐక్య రాజ్యసమితి వంటి సంస్థలు ఉన్నది అందుకే కదా. మిలిటరీ జోక్యం ఉందని ముషారఫ్‌పాలనపై విమర్శలు వచ్చినా ఈస్థాయి అణిచివేత మాత్రం లేదని షరీఫ్ ప్రభుత్వంపై ఇమ్రాన్ ధ్వజమెత్తారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై సుమారు 200కిపైగా కేసులునమోదుకాగా ఆయన ప్రస్తుతం అదియాలా జైలులో ఉన్నారు. తోషాఖానా, సైఫర్ వంటి కేసులకు సంబంధించి ఏడాదికాలంగా జైలుశిక్ష అనుభవిస్తున్నారు.



# 350 అడుగుల లోయలో పడిపోయిన ఆర్మీ వాహనం

## నలుగురు సైనికులు మృతి, ఒకరి పరిస్థితి విషమం

**శ్రీనగర్, జనవరి 4:** జమ్ముకాశ్మీర్‌లో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. బండిపోర్ జిల్లాలో శనివారం సదర్‌కూట్ పాయెన్ సమీపంలోని



ఒక వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోఈ ప్రమాదంజరిగిందని తెలుస్తోంది.

అప్రమత్తం అయిన భద్రతా బలగాలు పోలీసు సిబ్బందిఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలుచేపట్టారు. గాయపడ్డ జవాన్లను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కశ్మీర్‌లోయలో ఇలా ఆర్మీ వాహనాలుప్రమాదానికి గురికావడం ఇదేమీ తొలిసారి కాదు. గత ఏడాది డిసెంబరు 24వ తేదీ పూంచ్‌జిల్లాలో ఆర్మీవాహనం అదుపుతప్పి 350 అడుగులలోయలోకి పడిపోయింది. ఈఘటనలో ఐదుగురు సైనికులు మరణించగామరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో ఎలాంటి ఉగ్రకోణం లేదని ఆర్మీ స్పష్టంచేసింది. అంతకుముందు నవంబరు 4నరాజౌరి జిల్లాలో వాహణం స్కిడ్ అయి లోయలోపడిపోయింది. ఈ ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు ప్రాణాలు పోగొట్టుకున్నారు.

# మంత్రి హోదాలో మంత్రి సీతక్క షాద్‌నగర్ సందర్శన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 4 :** పంచాయతీరాజ్ శాఖ, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మొట్టమొదటిసారిగా మంత్రి హోదాలో షాద్‌నగర్ నియోజకవర్గాన్ని సందర్శించారు. ఆమెను చూసేందుకు తండోపతండాలుగా జనం ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలి ఘన స్వాగతం పలికారు. నందిగామ మండలం అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, చేగూరు గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో పెద్దఎత్తున ఆమెకు ఘనస్వాగతం లభించింది. రాజకీయంలో ఆమెది ఒక ప్రత్యేక పంథా.. అందుకే పార్టీలకు అతీతంగా అందరూ ఆమెను అభిమా నిస్తారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి ఆమెకు ఘన స్వాగతం పలికి తన అభిమానాన్ని చాటుకున్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిమానులు కనీవినీ ఎరుగని రీతిలో చేస్తున్న సంబరాలు చూసి మంత్రి సీతక్క కూడా ఆశ్చర్యపోయారు. తనపై ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్న కార్యకర్తలకు, ప్రజలకు, మహిళలకు అభివాదం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై గ్రామాల్లోనూ అవగాహన కల్పించాలి

## స్కూళ్లలో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు మంత్రి పొన్నం ఆదేశం



జిల్లా కలెక్టర్లతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈనెల 31 వరకు జరగనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అలాగే స్కూల్స్‌లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాల(బ్లాక్ స్పాట్స్)ను గుర్తించాలని.. ప్రమాదాలు జరిగే ప్రాం తాల్లో సైన్ బోర్డులను ఏర్పాటు చేయా లన్నారు. భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా, మండల కేంద్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టాలని శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా తెలంగాణలో గ్రామగ్రామాన రహదారి భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 3నుండి ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలు 31 వరకు జరగనున్నాయి. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని.. దానిని పూర్తిగా తగ్గించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, విశ్రాంతి లేకుండా వాహనాలను నడపడం లాంటి కారణాలవల్ల 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని... నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేస్తున్నామని.. అలాంటి వారికి జైలు శిక్ష విధించబడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల 7న రోడ్డు భద్రతపై జాతీయ మాసోత్సవాల్లో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. జిల్లాల్లో అవగాహన సదస్సులు, సెమినార్లు, వర్క్ షాప్‌లు నిర్వహించాలని.. పాఠశాలలు, కాలేజీలు, గురుకుల విద్యా సంస్థలు, వృత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకి సూచించారు. రహదారి భద్రతా నిబంధనల పై ప్రచార రథాలు, పోస్టర్ క్యాంపెయిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ముఖ్య రహదారుల్లో రహదారి నిబంధనల పర్యవేక్షణ చేయాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు చేయాలని.. హెల్మెట్, సీట్ బెల్ట్‌ల వినియోగంపై కఠిన నియమాలు అమలు చేయాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు.



# అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 4:** అజ్మీర్ దర్గాకు ప్రభుత్వం తరపున చాదర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమర్పించారు. కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, చిన్నారెడ్డి, వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అజ్మతుల్లా, ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నేతలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సుదర్శన లక్ష్మీనారసింహదివ్యస్వర్ణ విమానగోపుర మహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండాసురేఖ, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు సిఎంను ఆహ్వానించారు.

# బాలికల హాస్టల్లో కెమెరాల కలకలం

## రంగంలోకి దిగిన కలెక్టర్, ఎస్పీ

## కెమెరా పెట్టిన విద్యార్థి అరెస్ట్



కళాశాలను సందర్శిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 4, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాల బాలికల హాస్టల్లో కెమెరాలు పెట్టారని తెలుసుకున్న విద్యార్థులు ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. హాస్టల్ బాత్రూం వద్ద ఓ యువకుడు కెమెరాలు పెట్టినట్లు విద్యార్థినులు గుర్తించారు. ఈ మేరకు విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విషయం బయటకు తెలియకుండా ప్రయత్నించారు.కానీ హాస్టల్ విద్యార్థినుల ద్వారా విషయం తెలు సుకున్న ఏబీవీపీ వి ద్యార్థి సంఘాల నాయకులు పెద్దఎత్తున పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగంలోకి దిగడంతో విద్యార్థి సంఘాల నాయకులు వాగ్వాదానికి దిగారు. దీంతో కళాశాల వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. పోలీసులు విచారణ చేపట్టి అనుమానితుడిని అరెస్టు చేశారు.

**కలెక్టర్, ఎస్పీ సందర్శన**

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బాలికల బాత్ రూంలో సెల్ ఫోన్ కెమెరా పెట్టిన సంఘటన పై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్, విద్యార్థినులతో మాట్లాడారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠినచర్యలు ఉంటాయని కళాశాల యంత్రాంగాన్ని హెచ్చరించారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో పేలినబాంబు

## ఒకరు మృతి, పలువురికి గాయాలు

**యాదగిరిగుట్ట, జనవరి 4, ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్‌లో బాంబు పేలడంతో 8 కిలోమీటర్ల వరకు భారీశబ్దాలు రావడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కి పడ్డారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్‌లో బాంబు పేలడంతో అ విభాగంలో పనిచేస్తున్న నలుగురిలో బచ్చన్నపేటకు చెందిన ఎం. కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. ప్రకాశ్, నర్సింలు, వేణుగోపాల్‌లకు స్వల్పగాయాలు కాగా భువనగిరి ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిర్వహించారు. వీరిలో ప్రకాశ్‌కు శరీరం బాగా కాలిపోవడంతో ప్రత్యేక మెరుగైన చికిత్సకు యశోద ఆస్పత్రికి తరలించినట్లు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డైరెక్టర్ ఆపరేషన్ దుర్గాప్రసాద్ తెలిపారు. పేలుడు జరిగిన విభాగంలో మొత్తం 16 మంది కార్మికుల పనిచేస్తూ ఉండగా వీరిలో 12 మంది కార్మికులు వారి పని పూర్తి చేసుకుని బయటికి వెళ్లినట్టుగా తెలిపారు. అదే సమయంలో మిగిలిన నలుగురు కార్మికులు వారి పని పూర్తి చేసే క్రమంలో పేలుడు జరిగి ఉంటుందని తెలిపారు. రియాక్టర్ పేలిన ప్రదేశాన్ని పరిశీలించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పెద్దకందుకూర్‌లో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్‌లో రియాక్టర్ పేలిన ప్రదేశాన్ని పరిశీలించారు.

# దివ్యాంగుల కోసం లిపి కనుగొన్న లూయిస్ బ్రెయిలీ

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** కళ్లు కనిపించని దివ్యాంగుల కోసం బ్రెయిన్ లిపి కనుగొని, వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనుభావుడు లూయిస్ బ్రెయిలీ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని రకాలుగా ఈ సమాజం ఆదుకోవాల్సిన అవసరం ఉంది ఎవరు అధికారంలో ఉన్న దివ్యాంగులకు ఎలాంటి కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి 100 రూపాయలలో మొదటి రూపాయి దివ్యాంగుల కోసం ఖర్చు పెట్టాలి అది ఏ ప్రభుత్వం అయినా కూడా దివ్యాంగులకు నిధుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ రోజు దేశవ్యాప్తంగా దివ్యాంగులకు ఏ రకమైనటువంటి పరికరం కావాలన్నా అది ట్రై సైకిల్‌గాని బ్యాటరీతో కూడిన సైకిల్ గాని దివ్యాంగులకు కావలసినటువంటి అన్ని వసతుల్ని సమాకురస్తుందన్నారు. చదువుకోడానికి కావలసినటువంటి ప్రత్యేక మొబైల్ ఫోన్ కానీ వీల్ చైర్ గాని స్టిక్ ఇలా ఏదైనా కూడా ఈరోజు కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా అండగా ఉందన్నారు. ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చయినా సరే ఉచితంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొని అది అమలు చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు కావలసింది ఏదైనా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దివ్యాంగులకు ఏం కావాలో తెలుసుకునేందుకు ఇప్పటికే హైదరాబాదులో కొన్ని క్యాంపులు అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించాం తొందర్లోనే వాళ్లందరికీ వాళ్ల అడిగినటువంటి వస్తువులు కూడా ఇవ్వబోతున్నామన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు మూడు శాతం ఉన్నటువంటి రిజర్వేషన్ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు శాతానికి పెంచడం జరిగిందన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు నిరసన సెగ



సమగ్ర శిక్షా ఉద్యోగులతో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన సెగ తగిలింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం వికారాబాద్‌కు వచ్చారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద గత కొన్ని రోజులుగా సమగ్రశిక్షా ఉద్యోగులు రిలేదీక్షలు, నిరసన కార్య క్రమాలు చేపడుతున్నారు. స్పీకర్ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు స్పీకర్ కాన్వాయ్ వస్తుండటాన్ని గమనించిన సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రసాద్ కుమార్ కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు సమగ్ర శిక్ష ఉద్యోగులు తోసివేశారు. ఇది గమనించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొంతమంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి వినతి పత్రం ఇవ్వాల్సిందిగా సూచించారు. ఈ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వారి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు.

# రైతు భరోసా ఐదు ఎకరాలకే పరిమితం చేయాలి

## సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా బీద, మధ్య తరగతి రైతులకే పరిమితం చేయాలని, ఐదు ఎకరా లకు మించి వ్యవసాయం చేసే వారికి దీనిని ఇవ్వకూడదని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని కోరింది. సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి ఈ మేరకు ఒక లేఖ రాశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఎకరాకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం ఇచ్చిందని, అయితే దీనివల్ల వ్యవసాయం చేయని వారు, ఖాళీగా వుంచిన వేలాది ఎకరాల భూములకు కూడా ఈ పథకం వల్ల సంబంధిత రైతులకు ఆర్థిక సహాయం అందిందని ఆయన తెలిపారు.

దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై ఊహించని భారం పడిందని ఆయన వెల్లడించారు. ఇది మంచి సాంప్రదాయం కాదని, వ్యవసాయం చేయని భూములకు సంక్షేమ పథకం తాలూకు నిధులు ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై భారం పడి దీని ప్రభావం ఇతర పథకాలపై పడుతుందని ఆయన తెలిపారు.

అన్నంపెట్టే రైతులను ఆదుకోవడంలో తప్పు లేదని, అయితే బడా భూస్వాములకు ఈ పథకాలు అమలు చేయడంలో అర్థం లేదని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు తమ మనుగడ కోసం అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ చివరగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తీసే స్థాయికి తీసుకురావడం ఇటీ వల కాలంలో పెరిగిందని పద్మనాభ రెడ్డి తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలు ఇందుకు ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు కుటుంబాలు 50 శాతం లోపే వున్నాయని, రాష్ట్ర బడ్జెట్‌లో సింహ భాగం రైతు సంక్షేమానికే ఖర్చు చేస్తే మిగిలిన రంగాల పరిస్థితి దారుణంగా మారి. అభివృద్ధి కుంటుపడే ప్రమాదం వుందని ఆయన తెలిపారు.

రిజర్వ్ బ్యాంకు కూడా ఇదే విషయా లను వెల్లడించిందని ఆయన తెలిపారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని రైతు భరోసా కేవలం ఐదు ఎకరాల వరకు పరిమితం చేయాలని, నిజమైన రైతులకే దీని ని అమలు చేయాని ఆయన కోరారు.

# మంత్రి సీతక్క హామీతో గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు విధుల్లోకి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు విధులకు హాజరు అయ్యారు. మంత్రి సీతక్క తమ న్యాయపమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో తాము విధుల్లో చేరినట్లు గిరిజన కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా శివానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రె డ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆదివాసి గిరిజన బిడ్డలకు న్యాయం జరగలేదని, ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసి గిరిజన ఉపాధ్యాయులను సచివాలయానికి పిలిపించి మా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో చర్చలను సఫలమయ్యాయి రాష్ట్రంలో వివిధ ఐటిడిఏ పనిచేస్తున్నటువంటి గిరిజన కాంట్రాక్టు ఉపాధ్యాయులు 19 రోజుల సమ్మెకు మంత్రి సీతక్క హామీతో తిరిగి రాష్ట్రవ్యాప్తంగా విధుల్లో చేరామని తెలిపారు.

# పోలీసులకు ఎఐలో ప్రత్యేక శిక్షణ అనివార్యం

## సమాచార వ్యవస్థ బలోపేతంలో డిసిపిడబ్ల్యు పనితీరు భేష్

## బెంగళూరులో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంలో డైరెక్టరేట్ ఆఫ్ కోఆర్డినేషన్ పోలీస్ వైర్‌లెస్ విభాగం అందిస్తున్న సేవలు అభినందనీయమని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇకపై ప్రాంతీయ పోలీస్ వైర్‌లెస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చెయిన్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. శనివారం కర్ణాటకలోని బెంగళూరులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ డైరెక్టరేట్ ఆఫ్ కోఆర్డినేషన్ పోలీస్ వైర్‌లెస్ సెంటర్‌లోని ప్రాంతీయ పోలీస్ వైర్‌లెస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కొత్త హాస్టల్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్ తోపాటు దక్షిణ బెంగళూరు ఎంపి తేజస్వీ సూర్య, డిపిసిఎం అదనపు డైరెక్టర్ ఆర్కే వర్మతోపాటు హోంశాఖ ఉన్నాధికారులు, కేంద్ర భద్రతా దళాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బెంగళూరులోని సమన్వయ డైరెక్టరేట్ పోలీస్ వైర్‌లెస్, గృహ మంత్రిత్వ శాఖకు చెందిన రీజినల్ పోలీస్ వైర్‌లెస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కొత్త విద్యార్థి హాస్టల్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది. లా అండ్ ఆర్డర్ సంబంధిత అత్యవసర సందేశాలను ఢిల్లీతోపాటు 33 రాష్ట్రాల రాజధానుల మధ్య అంతర్రాష్ట్ర పోలీస్ వైర్‌లెస్ కేంద్రాల సహాయంతో 24 గంటలూ పంపుతూ పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థను సక్రమంగా, సమ న్వయంతో ఆధునిక పద్ధతుల్లో నిర్వ హిస్తుండటం అభినందనీయమని అన్నారు. శిక్షణకు వచ్చే వారికి ఉత్తమ సౌకర్యాలు అందించేందుకు ఈ కొత్త హాస్టల్ బ్లాక్‌ను నిర్మిస్తుండటం అభినందనీ యమన్నారు. పోలీసు కమ్యూనికేషన్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెంట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్‌చెయిన్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణా కార్య క్రమాలను అందించాలని సూచించారు. పిపిడిఆర్ సిబ్బందికి ప్రాముఖ్యతనిచ్చి, వారి టెక్నికల్ నైపుణ్యాలను పెంచేందుకు, వ్యక్తిత్వ నిర్మాణాన్ని వృద్ధి చేసేందుకు ప్రముఖ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించే అవకాశాలను అన్వేషించాలని కేంద్ర మంత్రి కోరారు.

# రేపటి నుంచి హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి

## బుద్ధభవన్‌లో ఫిర్యాదులు, సలహాలు స్వీకరణ : కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త: హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని ఈనెల నుంచి ప్రతి సోమవారం బుద్ధ భవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 04029565758, 04029560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు.

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య



తేజస్విని (ఫైల్)

**శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త:** తుర్కపల్లిలో ఓ ప్రైవేట్ స్కూల్‌లో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని ఇంట్లోని బాత్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శనివారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన నాగవెంకటరమణ,లక్ష్మి దంపతులు గత 15సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి తుర్కపల్లి గ్రామంలోని ఉమశంకర్ రైస్‌మిల్లులో పనిచేస్తు వారు జీవనం గడుపుతున్నారు. వారి కూతురు తేజస్విని (16) అదే గ్రామంలోని విజేత టెక్నోస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. అయితే శుక్రవారం తలనొప్పిగా ఉందని స్కూల్‌కు వెళ్లలేదన్నారు. అదే రాత్రి రోజుమాదిరిగా అందరు తినిపడుకున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం తేజస్విని తల్లి లక్ష్మి బాత్‌రూమ్‌కు వెళ్లె సరికి బాత్‌రూమ్‌లో కూతురు తేజస్విని చీరతో ఉరివేసుకుని కిందికి వేలాడుతూ కనిపించినట్లు తెలిపారు. తన స్కూల్ నోట్‌బుక్‌లో సూసైడ్ నోట్ రాసినట్లు వివరించారు. దీనిలో ఏంటిరా బాబు నా జీవితం పిచ్చిలేస్తుంది. ఏమిరావు, ఎపుడు చూదు తిన దం పడుకోవటం ఏంటి నా లైఫ్ అస్సలు నాకు నిజంగానే ఏమి రావా ఏంటి అసలు నా లైఫ్ మొత్తం ఇలానేనా ఉంటుందా నాకు అంటూ ఎవరు లేరా నా జీవితం చచ్చిపోవాలని అనిపిస్తుందని రాసి ఉంది. విషయం తెలుసు కున్న జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులను సిఎం చర్చలకు పిలవాలి

## సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలకు పిలవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాలో మాట్లాడుతూ 26 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశిస్తూ .. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయలేమన్నారని గుర్తు చేశారు. అయితే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేకపోతున్నప్పటికీ.. మిగిలిన సమస్యల గురించి మాట్లాడాలన్నారు. పేస్కేల్ అమలు, బేసిక్ పే గురించి కూడా మాట్లాడకుండా దాటవేత ధోరణి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు 2023 సెప్టెంబర్ 13న హన్మకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పూర్తిగా అవగాహన ఉందన్నారని.. వారి నియామకం కాంగ్రెస్ ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా తీసుకోవడం జరిగింద న్నారని తెలిశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల లోపు సచివాలయానికి పిలిచి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారని గుర్తు చేశారు.



భూమిపూజ చేస్తున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

# తెలంగాణకే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు

## చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**ధారూరు, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు వస్తున్నాయని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ధారూర్ మండల పరిధిలోని నాగారంలో బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ నిర్మాణానికి ఎంపి భూమి పూజచేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్క్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వానికి భారతదేశమంతా ఒక్కటే అని, రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా మోడీ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి కార్యక్ర మాలకు సహకరిస్తుందన్నారు. కానీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు వికారాబాద్ మున్సిపాలిటీకి కేంద్రం నుంచి నిధులు 6 కోట్లు వచ్చాయని, త్వరలో ఇంకా 6 కోట్లు నిధులు వస్తాయన్నారు. పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి నాగారం గ్రామానికి పెట్రోల్ పంపు మంజూరు చేయించాలని కోరారు. నాగారం నుంచి పెట్రోల్ పంపు వెళ్లాలంటే 15 కిలోమీటర్ల వెళ్లాలన్నారు.

# విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణ

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. చిన్నారెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఎన్విజన్ తెలంగాణ 2047 సింపోజియంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారులు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని అన్నారు. ఏ శాఖలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని అందుకు శాఖల వారీగా రోడ్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, వ్యవసాయం, ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక దృష్టిని సాధించాలని చిన్నారెడ్డి అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక గోయల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వైద్య శాఖ నిపుణులు డాక్టర్ గంగాధర్, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి, ఆర్థిక నిపుణులు జి ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఇంటినే కాదు, దేశాన్నే చక్కదిద్దగలదు

## అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో మంత్రి సీతక్క

## మహిళా సంఘాలకు రూ.50 కోట్ల రుణాల చెక్కు అందజేత



మంత్రి సీతక్కకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 4 :** మహిళలు ఇంటిని చక్కదిద్దడమే కాదు.. అవకాశం ఇస్తే దేశాన్ని కూడా చక్కదిద్దుతారని, అందుకే మహిళా శక్తిని ప్రోత్స హించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మహి ళ లకే ప్రాధన్యత నిస్తున్నా రని పంచాయతీరాజ్, గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం మధురాపురం, నందిగామ మండలం అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి, చేగూరు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. రూ.35.13 కోట్ల పనులకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాలకు రూ.50 కోట్ల చెక్కును అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజాన్ని బాగు చేసే శక్తి మహిళలకే ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తే బీఆర్ఎస్ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకోవడమే కాకుండా మహిళల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని, అవహేళన చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. మహిళా శక్తిని వెలికి తీయడంలో భాగంగా 15 రకాల వ్యాపారాలను ప్రభుత్వం రూపొందించిందని, దీనికి వడ్డీలేని రుణాలు అందించి ప్రోత్సహిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.

